గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 | హైదరాబాదు—దక్కన్. | REGISTERED No. M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర శ్రావణ బ॥ ౧౨ బుధవారము. (౨౪ ఆగస్టు ౧౯౨౭) { సంచిక ౩౧

భారతదేశ ప్రాథమిక పరిశ్రమ

నందగిరి వేంకటరావుగారు

వ్యవసాయము భారతదేశ పరిశ్రమ లన్నిటిలో ముఖ్యమైనది. ఇచ్చటి పట్టణవాసులకు మహాధన సంపన్నులకును, పల్లెలయందు కష్టపడిన జీవనము గడుపుచున్న బీదలకును, అవసరములగు యంత్ర వస్త్ర భోజనాది సౌకర్యములను ఒసంగి భారత మాతను సాధుప్రేరాలిగా నొనర్పుచున్నది. నలువురిలో ముగ్గురి చొప్పున ౩౧౯ లక్షల జనులలో ౨౨౪,౪౫౦,౦౦౦ జనులు వ్యవసాయము లేక దానికిసంబంధించిన వృత్తి వలన లభించిన జీవనోపాధిని సంపాదించుచున్నారు. భారతదేశ వ్యవసాయపు సాంవత్సరిక ఆదాయము ౧,౦౯౦,౦౦౦,౦౦౦ పౌనులు. ౧౯౨౫-౨౬ లో భారత దేశమున ౩౦,౫౪౨,౦౦౦ టన్నుల బియ్యమును, ౮,౭౦౮,౦౦౦ టన్నుల గోధుమలును, ౧౫,౬౨౯,౦౦౦ టన్నుల ఇతర ఆహారధాన్యములు, ౩,౮౫౬,౦౦౦ టన్నుల తైలధాన్యములును, ౨,౯౩౭,౦౦౦ టన్నుల బెల్లమును, ౬౦,౪౫,౦౦౦ బేలు ప్రత్తియు, ౧౦,౭౯౯,౦౦౦ బేలుల జనుము పండెను. ఆ సంవత్సరమునందే ౩౬౯,౫౦౬,౦౦౦ పౌనుల తేయాకు, ౨౨,౧౦౬,౦౦౦ పౌనుల కాఫీ, ౧౯,౯౭౦,౦౦౦ రబ్బరు, ౩౦,౨౮౪,౦౦౦ పౌనుల విలువగల నీలిమందు సిద్ధమయ్యెను. ఇచ్చటి దినుసుల ఎగుమతిచే ౬౩,౭౫౧,౦౦౦ పౌనులు ప్రత్తి వలనను, ౨౫,౨౫౨,౦౦౦ పౌనులు జనుము వలనను, ౧౬,౦౦౦,౦౦౦ పౌనులు ఆహారధాన్యములు మొదలగు వానివలనను, ౧౭,౦౦౦,౦౦౦ పౌనులు తేయాకు వలనను, ౧౦,౦౦౦,౦౦౦ పౌనులు తైలధాన్యముల వలనను, మొత్తము ౨౫౦,౦౦౦,౦౦౦ పౌనుల రాబడి కలిగినది. ఆరాబడియందు ౧౫౧,౦౦౦,౦౦౦ పౌనులు దిగుమతి కొరకు చెల్లింపబడినవి

ప్రాచీన గ్రామములు

ప్రాచీన కాలమున భారతదేశమందు ఆయా గ్రామములకు కావలసిన ధాన్యములు అచ్చటచ్చటనే పండుచుండెను. కాని భూమిశిస్తుల కఠినము చేతను, సూయజ్ కెనాల్ తెరువబడుట చేతను, బ్రిటిషు ప్రభుత్వ విస్తీర్ణము మరియు వ్యాప్తి చెందుచుండుట చేతను, కాలము సంతతము మార్పు గలిగినది. విదేశీయుల అవసరములు ఇచ్చటి కృషీవలులను ప్రత్తి, జనుము, పట్టు, పొగాకు మొదలగు వానిని ఎక్కువగా పండించుటకు ప్రోత్సహించెను. భారతీయులు ధనపిశాచమునకు లోనైయుండుటచే ఇతర దేశీయుల పరిచయము వీరికి మొదలుగా లభించినది

గత శతాబ్దాంతమున ఆంగ్లేయ వ్యవసాయ శాస్త్రమునందు ఎక్కువ సులభము గలిగినట్లు భారతదేశ వ్యవసాయ పరిశోధనయందు ఉత్సాహమును, నూతన మార్గములను అవలంబించినవి. సుమారు ఇరువదియైదు సంవత్సరములనుండి ప్రభుత్వమువారు విశాలముల నవనవముగ పంటల పండించుటకు ప్రోత్సహించుచున్నారు. వ్యవసాయమును శాస్త్రపద్ధతులపై నడిపించుటకు కృషీవలుల ప్రోత్సహించి ఎక్కువ సేద్యము చేయించుటకై ౧౮౯౧ సంవత్సరములో ఇండియా ప్రభుత్వమువారిచే భారతదేశ వ్యవసాయ ఇన్స్పెక్టరు జనరల్ నియమింపబడెను. ఈ నియామకమునకు ౧౮౮౦లోని కరువునివారణ సంఘమువారి ప్రోత్సాహమే కారణము.

పూసాలోని వ్యవసాయసంస్థ

౧౯౦౩వ సంవత్సరమున వ్యవసాయ సంబంధమగు ఒక ఘనకార్యము జరిగినది. ఒకానొక సంపన్నుడు పూసాయందు "ప్రభుత్వ వ్యవసాయ పరిశోధక సంఘము" అను పేరు గల సంస్థను స్థాపించుటకు ఇండియా ప్రభుత్వమువారు అనుగ్రహించిరి. దానియందు సకలవస్తు పూరితములైన ప్రయోగశాల (Laboratories)లును ఒక గొప్ప వ్యవసాయ విద్యాలయము మొదలగునవి స్థాపింపబడియున్నవి. ఈ వ్యవసాయక పరిశోధక సంఘము ఇతర ఆంగ్లదేశముల సంఘములతో పోల్చుట కెంతయో తగినది. దీనియందు ఒక మంచి గ్రంథాలయముకూడా యున్నది. భారతదేశ వ్యవసాయక సంస్థలన్నిటిలో పూసా, కోయంబత్తూరు సంస్థలే ప్రాముఖ్యత వహించినవి. సేద్యము గావింపబడిన భూవిస్తీర్ణము ఎప్పటికన్న గత సంవత్సరము ౨,౦౦౦,౦౦౦ ఎకరములు హెచ్చినది. ఈ హెచ్చు భూమియందు ధాన్యము, అపరములు, చెరకు, కొబ్బరి అనునవి పండింపబడెను.

మనదేశమున ఎక్కువగా ప్రత్తి పండుచున్నది. మనవారి ఇతరదేశీయుల కోరిక ననుసరించి పండుబడి ఆధిక్యత మరుగైనది. కొన్ని సేద్యముగా నిలిచియున్నవి. ఇట్టి ప్రయత్నము చాలకాలము నుండి జరుగుచుండె. ఇప్పుడు కొంత జయము గాంచినది. ౧౯౨౫-౨౬ సంవత్సరములలో సుమారు ౩,౦౦౦,౦౦౦ ఎకరముల (అనగా మొత్తము విస్తీర్ణము యొక్క ౧౨/౧౦ వ భాగము) యందు ప్రత్తి సేద్యము గావింపబడినది. పంటలలో ఎక్కువగా విజయము నొందినది పేరుగాంచినది గోధుమపంట. ఇప్పుడు భారతదేశమున గోధుమలు పండించుచున్న భాగము (Great britain) దేశమందలి వ్యవసాయము కన్న ఎక్కువగా నున్నది. భారతదేశము యావత్ ప్రపంచమందలి ఇతరదేశముల కన్న ఎక్కువ బియ్యము పండించుచున్నది. ఎగుమతి చేయబడుచున్న బియ్యములో మూడు భాగములు బర్మాదేశపు బియ్యమే. విదేశ ఆంగ్లేయులు కొనుచున్నారు.

చక్కెర

చక్కెర ౨,౮౫౦,౦౦౦ ఎకరములయందు పండించబడుచున్నను గత సంవత్సరము భారతదేశమునకు ౯౦౦,౦౦౦ టన్నుల తెల్ల చక్కెర ౧౦,౦౦౦,౦౦౦ పౌనులకు దిగుమతి కాక తప్పలేదు. ఇంత చక్కెర దిగుమతికి, మనదేశమున చక్కెర చాలా తక్కువగా సిద్ధమౌటయే ముఖ్యకారణము. కోయంబత్తూరు నందు స్థాపింపబడిన ప్రభుత్వ చక్కెర సంస్థ నిలయము ఈ చక్కెరాభివృద్ధికై తోడ్పడునని యాశింపబడుచున్నది

పొగాకు

భారతదేశమునకు ౭,౫౦౦,౦౦౦ పౌనుల పొగాకు ౧,౫౦౦,౦౦ పౌనుల వెలకు దిగుమతియాయె? ౨౫,౦౦౦,౦౦౦ పౌనులు ౭౫౦,౦౦౦ పౌనుల వెలకు మాత్రమే ఎగుమతియు చేయబడుచున్నది ఇందులకు కారణము ఇచ్చటి కృషీవలులు మంచివానిని పండించకుండుటయే. అమెరికా దేశీయులు అతిజాగ్రత్తతో పొగాకును తయారు చేయుచుండుటచే మిక్కుటముగు లాభమును పొందగల్గుచున్నారు జనుము పంటయందు భారతదేశము అమితలాభమును పొందుచున్నది. ఈ పంట యభివృద్ధికై బెంగాలు పంపు మంచి శ్రద్ధగైకొనబడుచున్నది సెవ్యగాం ప్రక్క మంచి జనుముయొక్క విత్తనము లొసగబడినవి

గమనింపు

పై యంశములను బట్టిచూడ మనదేశ వ్యవసాయస్థితి శోచనీయమగుచున్నది. వ్యవసాయాభివృద్ధిని గురించి రెండు ప్రశ్నలుత్పన్నమగుచున్నవి. ౧. కృషీవలులు తమకు కావలసిన వస్తువులను (బియ్యము మొదలగునవి) పండించుకొని తక్కినజాతియు విలువగల వస్తువులను (పొగాకు ప్రత్తి మొదలగువానిని) పండింపవలయునా? అట్లొనర్చిన వ్యవసాయకులకు ధనము మిక్కుటముగా లభించును. అవసరములగు యంత్ర సౌకర్యములచే వ్యవసాయాభివృద్ధి కాగలదు. కాని, మనదేశమున వ్యవసాయకులు గాని వారికి, కావలసిన వస్తువులు దొరకకుండుటచే క్షామము సంప్రాప్తించును. దేశము అనిష్టముల పాలగును ౨. వ్యవసాయకులు ఏన దేశీయులకు కావలసిన వానినే పండించవలయునా? ఈరీతియొనర్చిన స్వదేశీయులెల్లరకు కావలసిన ధాన్యములెల్ల దొరకును గాని, కృషీవలుల కవసరమగునంత ధనము దొరకకుండుటచే భూమి పన్నులు, ఇతర వ్యయములు, దినదినము పెరుగుచుండుటచే, వ్యవసాయ పరిశ్రమాభివృద్ధికి భంగము వాటిల్లక మానదు. పై రెండు విషయములను మహాశయులు గమనించి ఎద్దానినైనను స్థిరపరతురని నమ్మకము.

బీజమా లేక సహవాసమా?

ప్రపంచమందు మానవుల భాషాది చేష్టలకు బీజము (ఉత్పత్తి) ప్రధానమా లేక సహవాసము ప్రధానమా యను సంశయము నాటికిని నేటికిని గొప్ప గొప్పవారి మనస్సులలో పరిభ్రమించుచున్నవి

జలాలుద్దీన్ చక్రవర్తిగారికి, మానవునికిమాటలాడు శక్తి పుట్టుక (బీజము) వలననే యేర్పడియుండెనా, లేక ఇతర మానవుల సహవాసము వలన వచ్చెనా యను చింతచింత కలిగెను. దానిని పరీక్షింపవలెనని తలచెను మొగిల్ చక్రవర్తుల కోరికల కేమి కొదువగలదు? దానికొరకై నగరమునకు బహు దూరమున నొక బంగ్లా కట్టించెను. దానికి „గుంగ్ మహాల్" (మూగిమేడ) అని నామకరణము చేసెను. ఆబంగ్లాదగ్గర యేమానవుని ధ్వనులు చేరకూడదు. అచ్చట అప్పుడే పుట్టిన శిశువుల నుంచెను వారిని పోషించుటకై మూగివారి నేర్పాటు చేసెను,

కొన్ని సంవత్సరములు గడచెను ఒకనాడు పాదుషాగారు ఆబాలురను తన దర్బారునకు రావించి సంభాషించెను. „గూ" „గా" యని యాబాలురు కూయ దొడగిరి. ఈ ధ్వనులు ఎవ్వరికర్థమగును? పాదుషాగారికి మానవుల సంభాషణ శక్తి సహవాసము వల్లనే కలిగినదని నిశ్చయమయ్యెను.

* * * *

ఈ సిద్ధాంతము అన్ని విషయములలోను సరియైనదని ఇంకొక వృత్తాంతము నిరూపించెను. శ్రీ మహారాజా రంజీతుసింగు గారికిని శ్రీ హోల్కరు గారికిని కలిగినట్టి వైర్య మేకలిగెను. వారు వానినిట్లు పరీక్షించుకొనిరి. వారి యాస్థానమందు "మీరాసీ" యను నొక తెగవారుండిరి. వారు చాతుర్యములో, హాస్యములో ప్రసిద్ధి జెందిన యంతటి వారట్టులే. ఒకతూరి యొక మీరాసీకి పుట్టిన శిశువును తీసికొని యొక సర్దారుని యింటిలో పెంచుటకిచ్చెను. ఈ శిశువు పెద్దవాడై సర్దారు పిల్లలతో జాటిగ చదువుకొనుచుండెను. ప్రతిదిన మీ కొండిక బడినుండి రాగానే యొక్క పెద్ద తెట్టులో రొట్టెనుంచి వానికి చూపుచుండిరి. వాడందలి రొట్టెను తీసుకొని తినుచుండెడివాడు. ఒకనాడు రంజీతుసింగు మహారాజాగారా బాలుని పరీక్షించ నెంచి వాడు బడినుండి రాకముందే తెట్టులో నొక చెప్పును (పాదరక్ష) పెట్టించెను. బాలుడు వచ్చి యాతురతతో చెప్పును బట్టుకొని భగ్నమనోరథుడై యేడువ సాగెను. మహారాజా వాని యాక్రందనమునకు గారణమడుగ వాడిట్లు పలికెను ,,అందరును రొట్టెలు (చెప్పులు) తినుచుండగా నాకొకటే యిచ్చియున్నారు''

ఈ సమయస్ఫూర్తిని చతురతను జూచి మహారాజు సంతోషపట్టలేకపోయెను. ,,వీరు మీరాసీ. వీరి గుణములు బీజసంబంధమైనవి (పుట్టుకనుండి వచ్చినవి) కాని సహవాస మేమియు వీనిపై పనిచేయలేదు.'' అని సెలవిచ్చిరి.

* * * *

నేడు ఆంగ్లదేశపు ప్రసిద్ధ మనస్తత్త్వ సిద్ధాంతులు నేరములు చేయువారి విషయమై వీరి చర్యలు పుట్టుకచే వచ్చెనా లేక సహవాస ఫలితములా యను విషయము చర్చించుచున్నారు. ఇందు ప్రసిద్ధుడైన డాక్టర్ ఆర్నాల్డ్ యను నతడు మానవులు పుట్టినప్పుడందరును అమాయకులు అనియు తర్వాత నేరములు కారణ జన్యములనియు సిద్ధాంతము చేసియున్నాడు. ఒకనాడీ డాక్టరుగారు ,,స్కాట్లాండ్ యార్డ్'' కు పోయిరి. ఇచ్చట ఇంగ్లీషువారు తమ ,,డిఫ్యా'' (సి. ఐ. డి) వారిని తయారు చేయుదురు. అచ్చట యొక పోలీసు అధికారితో ఈ విషయమై ముచ్చటించిరి. పోలీసు ఆఫీసరుగారు తన యనుభవమును బట్టి యేమనుష్యునినైనను వాని ముఖలక్షణములు పరీక్షించి వాని గుణములను జెప్పవచ్చునని సెలవిచ్చిరి. ఆర్నాల్డ్ గారు వెంటనే తన జేబినుండి రెండు పటములను దీసి పోలీసు అధికారిచేతిలో బెట్టి యిందు విశేషము చెప్పుమని యడిగిరి. పోలీసు అధికారి తన సూక్ష్మదర్శిని (Microscope) తో నా పటములను సెగదిగ జూచి తలయూచి విమర్శించి, విమర్శించి, నిశ్చయించి యందొక పటమును జూపి ,,ఈ స్వరూపి పక్కా బద్మాషు సుమా'' యని మనవిచేసిరి. పాపమా బిరుదమందిన యమాయకుడు కొంటర్బరీ ఆర్చి బిషప్‌గారు; ఆగా ఇంగ్లాండులో నెల్ల గొప్ప మతగురువు.

* * * *

ఈ తత్త్వమింకను యెన్ని బరిశీలనములచేత నిశ్చయింప బడవలయునో తెలియదు.

సతీ ప్రబోధము

(శ్రీమతి లక్ష్మీ నరసమ్మగారు)

విద్య నేర్పుటకు విజ్ఞానము కొరకున్న విషయమును మంచి ప్రోత్సాహము లిచ్చుచుండిరి. బి. ఏ. ఎం. ఏ బిరుదులు పొందవలయునని కృషి చేయుచుండిరి. మరియు మీరు విద్య సుగుణవంతులై నేర్చి, స్త్రీలకు విద్య కూడదని వాదించువారి మూఢ విశ్వాసముల నశింపజేయు ఎడ నుత్సాహవంతులై యుండక పోగా మీ ప్రవర్తనముల వలన వారి వాదముల బలపరచుచున్నారు. వారి మూఢ విశ్వాస సౌధము అను బునాదు లేర్పరచుచున్నారు. వారి హృదయ క్షేత్రములందు మౌర్ఖ్య సంకల్ప బీజముల నాటుచున్నారు. వారి మర్యాదములను మీరు ఆ తోలగ నడచుచున్నారు. భూమిని నిష్కంటకముగ జేసి మంచి విత్తనముల నాటిన కృషీవలుని వలె స్వార్థత్యాగాది దుర్గుణముల నశింప జేసికొని శాంతాది సుగుణములచే మీ అంతఃకరణమును పరిశుద్ధత నొందజేయవలయు. హృదయ నైర్మల్యము నొందినగాని మీరు దేశసేవ జేయుటకు శక్తులు గానేరరు. ఎందూ సతీ ధర్మములగు పతిభక్తి, వినయము, పరోపకార బుద్ధి, మున్నగు సుగుణములు గోల్పోయి, సోమరితనము, స్వాతిశయము, అసూయ, పరనింద, మున్నగు దుర్గుణముల కాలవాలమగుచున్నారు. స్వభాషాభిమానము, స్వమతాభిమానమును బూర్తిగ వదలి యాంగ్లేయ భాషాభిరుచి కలవారై పాశ్చాత్య ధర్మముల నవలంబించుచున్నారు. మీరు స్వభాషను నేర్చుకొనక పోగా నేర్చినవారితో నైకమత్యముగ నుండక పోవుట, వారి యభిప్రాయముల వెలిపుచ్చుట కవకాశ మీయక పోవుట, వారిని నిరాదరించుట, మున్నగు దుర్గుణములకు గురియగుచున్నారు. మీరు బి. ఏ ఎం. ఏ పరీక్ష లిచ్చినందున ఫలితమేమి? స్వభాషా పరిజ్ఞానము నిరాకరించుట, స్వభాషా సేవకుల గని యసూయపడుట వీరికేల తెలియును? వీరి మతము మాకు తెలియదా! అని నవ్వించుట మున్నగు దుర్లక్షణములు గలవారుగ పరిణమించుచున్నారు. ఉత్తముడు తా నెంత తెలిసినను పరశకవ్వడు తెలియునని గర్వించుట సజ్జన లక్షణము కాదు.

గీ॥ కడగి మరెకమ్ము గాయంబు గాంచుకరణి
అల్పమతులు లోపమ్ముల నరయుచుంద్రు
గుణములను సమ్మె గవలంత్రు సుమతులగుచు
పరుల దోషమ్ము తెలుపుట పాపహేతువు॥

కావున మీరట్టి సుశీలురగుచున్నారు. మీరు విద్య నేర్చి విజ్ఞానము నార్జించినందున ప్రయోజనమేమి! సతీధర్మములు తెలిసినంత మాత్రమున పతివ్రతలగుదురా? ఆచరించినప్పుడు గదా? తెలిసినందులకు సార్థకము. విదేశీయులు గూడ హిందూ సతీ ధర్మములు శ్రేష్ఠములని విశ్వసించు చుండగ కనుల సాన్నిధ్యమందుండియు దాని సౌరభమును గ్రహింప నేరని మండూకములవలె విద్యావతులు మీ సతీధర్మముల యొక్క విలువను గ్రహింప నేరకున్నారు. (దేశభాషలన్నింటి వెలుగు తెన్గు) అని పూర్వకాలమునుండి ప్రసిద్ధి బొందిన యాంధ్ర భాషాభిమానము వదలి, పరభాషా పేక్షులై హిందూ సతీ ధర్మములనుల్లంఘించుచున్నారు. సోదరి! కన్యాపాకము మరిచినట్లు ఆంధ్ర భాషాజ్ఞానము లాంగ్లేయులు ప్రవర్తింపచేసిన విషయములు గాక సరిగా తెలుసుకొనలేక అన్యుల పరిశీలించి చెప్పిన విషయమును నేర్చుకొని ఇంగ్లీషు సుశిక్షితులగు కొందరు నేర్చిన వారు ప్రవర్తించిన యాశ్చర్యకర యాస్థానముతో నాదరణముతో నాలించుచున్నారు. పఠితలు వచ్చిన ప్రకటనలు నుసురు కొనవలెను ఇంగ్లీషు నేర్చినవారి సూచనకు కొందరున్నారు. కారణమేమి? పరభాషనుండు గల అభిరుచియే. స్వభాషాభిరుచి యున్న యెడల కొంత సమయము కేటాయించరా? (ఉదాహరణకు) ఒక మూర్ఖుడు వైద్యము నేర్చి తన పతి సుఖించు కౌషధము చేసినచో వారు విశ్వసించరు. అతడు వాడిన ఔషధమునే నాలుగు ఇంగ్లీషు ముక్కలు నేర్చిన యతడు వాడినచో గొప్ప డాక్టర్ అనియు, దివ్యౌషధమనియు నమ్మెదరు. విద్య, వివేకములున్న పరమును వదలి పరులకై నాట్యమాడుచున్నారు. మీరు విద్యయందు స్వార్థరహితముగను, వివేకము, పూర్ణానుసారముగ నున్నది. మీరు విద్య నేర్చి విజ్ఞానము సాధించి తోడి స్త్రీలకు బోధించుటకు బదులుగ స్వభాష స్వమతాభిమానముల వదలి స్వమతస్థుల నిందించుచున్నారు. మీరంతే, బి. ఏ. ఎం. ఏ. పరీక్ష లిచ్చినను, మీ రెవరన్న ఆంధ్రులను, హిందువులును, అంతేగాని ఆంగ్లేయులని చెప్పబడు వీలులేదు గదా! మాయింటివారు కస్తూరివారు, మాయింట్లో గవ్వలమూట లెంతో ఉన్నట్లు మేమాంధ్రులము. మాకాంధ్ర భాషరాదు. అనుట యెట్లున్నది. మన మాంధ్రులమైయుండి యాంధ్రభాష రాదనుటకన్న అవమాన మున్నదా? ఏదేని భాషాజ్ఞానము వారు సంపాదింపక దానికై విశేష ప్రయత్నము చేయ నక్కరలేదని కొందరనెదరు. బి. ఏ ఎం. ఏ పరీక్ష లిచ్చినవారు గూడ నొక విషయమును తెలుగున సభలో ప్రసంగింప జాలకుండుట మనము చూచుటలేదా? కారణమేమి? ఆంధ్రభాషా జ్ఞానము లేకపోవుటయే. స్వభాషా జ్ఞానము లేనిది స్వసంఘము నెట్లు రక్షింప గలరు? మీరే బి ఏ ఎం. ఏ పరీక్ష లిచ్చినను జనులకు మాతృభాషతో బోధింప వలయును కాని యాంగ్లేయ భాషతో ఉపన్యసింప వలదు వినరు గదా? ఏల? ఇంగ్లీషు పరభాష యగుట వలన, అనేకులకు ఇంగ్లీషు రానందున కనుక దేశసేవజేయ దలచిన నాయికలకు భాషా జ్ఞానము నావశ్యకము. స్వభాషాభిమానము, స్వమతాభిమానము లేకపోవుట మన యాంధ్రులకేగాని మరియే యితర మతస్థులకును లేదు. కనుక నే మన భాష, నామమాత్రావశిష్టమగుచున్నది. మీ రాంధ్రభాష నేర్చుకొని నేర్చినవారిని నిరాదరించుచు బరిహసించుచుంటిరి. ఇంక మన భాష యెట్లభివృద్ధి కాగలదు? మీ రాంధ్రభాష నేర్చి నందులకు పూర్వమున్న శీలమును గూడ గోల్పోయి యుంటిరి. ఎట్టివ విజ్ఞానము నార్జించు సభల కేగునప్పుడును, వినోదములకై నాటకముల జూడబోవునప్పుడును, ధర్మముల కేళీ గృహములకు నేగునప్పుడు వెళ్లుచుందురు.

మల్లెపూలు ముడ్చుకొని పరిమళ ద్రవ్యముల తోను, చీని చీనాంబరములతో శృంగారించుకొని వెళ్లవచ్చునా? ఇవి హిందూ సతీధర్మములా? హిందూసతులు తమ భర్తల కేళీ గృహముల కేగునప్పుడే శృంగారించుకొన వలయు. శుచి కొఱకని కొంకణాలు భావించురు శృంగారము వేరు, శుచివేరు. స్నానముచేసి, కేశ సంస్కార మొనరించి శుభ్రవస్త్రము ధరించుట శుచియనదగును. పరిమళ ద్రవ్యములతో భూషణాదులతో విలువగల వస్తువులతో శృంగారించుకొనుట శృంగారమాగును. మనము నిత్యము పిండివంటలతో భుజింతుమా? సామాన్య శాక పదార్థములతో భుజించుట వంటిది శుచి. పిండివంటలతో భుజించుట వంటిది శృంగారము. తా చెడ్డ కోతివనమెల్ల చెఱచె నన్నట్లు హిందూ సతీ ధర్మముల నుల్లంఘించుటయే గాక మీసంతతి వారికి [illegible]నముల నొసంగుచున్నారు. హిందూసతులన్న విఖ్యాతి యశస్సునకు, మీరు కళంకము నాపాదించు చున్నారు. మీరాంగ్ల భాష నేర్చినందులకు ఫలిత మిట్లు పరిణమించినది. పూర్వులు ధనమును దాచకున్న నష్టమగునని, స్త్రీని కాపాడకున్న భ్రష్టురాలగునని యెంచి రక్షించిరి స్త్రీల కేర్పరచిన [illegible] ఘోషాపద్ధతిచే మితిమీరి పరుగున గృహముల కేగుట గూడ మానివేసిరి. ఇట్టి [illegible] ఘోషాను [illegible] భాష నేర్పిన, ఒకల వ్యాపారముల సౌకర్యముకలుగునని తలచి ప్రారంభించిరి ఇప్పుడీ తప్పు [illegible]

అన్సారీ సా॥ సందేశము

రాబోవు సంవత్సరమునకు నన్ను జాతీయ మహాసభాధ్యక్ష పదవికి ఎన్నుకొనిన యెడల దేశమునందలి వేర్వేరు సంఘములయం దైకమత్యము కుదిర్చి భారతీయుల నందరను ఒక్క బలమగు జాతిగ నొనర్చుటకు ప్రయత్నించెదను. వీనిపైననే భారతదేశపు చావుబ్రతుకు లాధారపడి యున్నవి. భారతజాతీయ మహాసంఘమువారు ఆమోదించిన హిందూ మహమ్మదీయ సమ్మేళన సూచనలను, హిందూ మహమ్మదీయ ప్రజలకు బాగుగ బోధించి తెలియజెప్పవలెను. ఆ సూచనలను ప్రజలు చర్చించి అంగీకరించునటుల నొనర్చుటకు తగు వాతావరణమును కలుగజేయవలెను. ౧౯౨౪ర సంవత్సరమున ఢిల్లీయందు జరిగిన శాంతి సమావేశమువారు గావించిన విశాల భావోపేతములగు తీర్మానములను గూడ ప్రజల కందరకును బాగుగ తెలియునట్లు ప్రచారమొనర్చి ఆయా సంఘములచే నంగీకరింప జేయవలెను. ఇంక బహుతీవ్రముగ ప్రచారమొనర్పవలెను ప్రతిగ్రామమందును పట్టణమందును సంయుక్త పంచాయతులను ఎన్నుకొని, ప్రస్తుతము ఢిల్లీనగరమున చేయుచున్నట్లే పనిచేయవలెను. కాంగ్రెసు మహాసభ కవాటములను పూర్తిగా తెరచి అన్ని మతములవారును, సంఘములవారును, రాజకీయపక్షములవారును, ప్రవేశించుటకు సంపూర్ణావకాశము నొసగవలెను భారత క్రైస్తవులు, ఆంగ్లో హైందవులు భారత నివాసులగు యూరోపియనులు మొదలగువారందరునుగూడ కాంగ్రెసునందు చేరునట్లు ప్రోత్సహింపవలెను మహిళాసంఘము బ్రాహ్మణేతర పక్షమువారిపుడు చేయుచున్నట్లే మితవాదులు స్వతంత్రులునుగూడ కాంగ్రెసునందు విశేష సంఖ్యాకులుగ చేరునటుల చేయవలెను. ఇందునిమిత్తము మనప్రధాన సిద్ధాంతములు తప్పక అవసరమగుచో అన్నిటిని వదలివేయవలెను. అంతగా అవసరమగుచో ఖద్దరు ధారణ నియమమును గూడ తాత్కాలికముగ వదలివేయవలెను. ఖద్దరు దేశములో వేళ్లునాటుకొనిపోయినది. కాంగ్రెసులో ఇపుడీ నియమమును తొలగించుటవలన ఖద్దరునకు ఏవిధముగను నష్టము కలుగజాలదు. గాంధి మహాత్ముడు, సర్ పి. సి. రాయిగార్లవంటి మహానాయకుల ఆధ్వర్యమున నాటబడిన ఖద్దరు బీజము మొలకలెత్తి దినదిన ప్రవర్ధమాన మగుచున్నది. అచిరకాలములోనే అది మహావటవృక్షమువలె విశ్వవ్యాప్తమై వివిధ పుష్పఫల సమన్వితమై సంపూర్ణకళలతో శోభిల్లగలదు.

హిందూ మహమ్మదీయ సమ్మేళన ఒడంబడిక సూత్రమువలనను, ఢిల్లీ శాంతిసమావేశ సిద్ధాంతములవలనను, అన్ని మతములవారును, కులములవారును ఏకమై ఒకటిగా నిలచినయెడల శాసనసభలందు ప్రజా ప్రతినిధులందరు ఏకమై ఒక్కజాతీయ పక్షముగ నిలచినయెడల, ప్రజలందరును కాంగ్రెసునందు చేరుట కనుకూలముగ నిబంధనల మార్చిన పిమ్మట దేశమందన్ని ప్రాంతములందును కాంగ్రెసు సంస్కరించి, అపారబల సమన్వితమగు సంస్థ నొనర్చుట కష్టముగాదు ప్రస్తుతమున కాంగ్రెసు సదస్యులను బలపరచుటకును, శక్తివంతము నుపయోగించి ప్రయత్నింపవలెను. మనమిట్టి ప్రయత్నముల గావించినయెడల ఒకసంవత్సరములో కోటి సభ్యులజేర్చుట కష్టముగాదు. ఇంతియగాక కాంగ్రెసువారు కార్మిక సంఘముల నేర్పరుపవలెను ప్రస్తుత మున్నవానిని బలపరుపవలెను. పట్టణాలలో వ్యవసాయమునవుగాని, పల్లెములలో పరిశ్రమలనుగాని ప్రాణాధారమగు కార్మికుల సౌఖ్యమును కాంగ్రెసువారు తమ ప్రధానాదర్శముగ నిడుకొనవలెను.

భారతదేశమునకు కావలసిన స్వరాజ్య ప్రభుత్వరూపమును నిర్ణయించుట కిదివరకే ప్రయత్నములు జరుగుచున్నవి ఈ ప్రయత్నములను త్వరితముగ సాగింపవలెను బాబు భగవాన్దాసు గారును, డాక్టరు బిసెంటుగారును, ఇదివరకే ఈపనికి పూనుకొని రెండు చట్టములు తయారుచేసిరి ఇంకను ఇట్టివి చాల గలవు చట్టనిర్మాణమునందు ప్రత్యేకాభిజ్ఞత గల కార్యకసంఘముగ నేర్పడి వీనినన్నిటిని విచారించినచో మంచిచట్టమును తయారుచేయుట కష్టసాధ్యముగాదు

మదరాసు నందు జాతీయ మహాసభ సమావేశమగు లోపల ఏపని పూర్తిగావలెను రాయలు కమిషను వారిది యెట్లుగాదగు, అది యెటుగాదగు, అని ప్రజలు [illegible] పెట్టుకొనుచున్నారు. అందుచే, స్వరాజ్యమనగా నేమియో ప్రజలలో ప్రతి వానికిని స్పష్టముగ తెలియవలెను. అనేకులు స్వార్థ పరులగు వారు కొందరు, స్వరాజ్యమనగా హిందూ రాజ్యమనియు, మహమ్మదీయ రాజ్యమనియు, చెప్పిచు ప్రజలలో లేనిపోని అపోహల గల్పించు చున్నారు స్వరాజ్య ప్రభుత్వ మెట్లుండునని ఇపుడు నిర్ణయించిన యెడల ఇట్టి స్వార్థపరుల ఆటలకు అవకాశముండదు

ప్రస్తుతము మనశక్తు లన్నిటిని ఒక్కచోట కేంద్రీకరించి, మన అంతస్వాతంత్ర్యములగు సాంఘిక వైషమ్యములతోడను, రాజకీయ విభేదములతోడను పోరాడి వానిని నిర్మూలపరుపవలెను. హిందువులును మహమ్మదీయులును స్వకుటుంబ నాశనకరములగు మతకలహములను వదలవలెనని ప్రార్థించుచున్నాను.

వివిధ విషయములు

డిగ్రీల విలువ

రంగాపూరు (వంగరాష్ట్రము) విద్యాశాఖ డిప్యూటీ ఇన్స్పెక్టరు సర్ ప్రఫుల్ల చంద్ర రాయి గారు ప్రస్తుత విద్యా పద్ధతి వలన కాలము వ్యర్థ మగుచున్నదనియు, మాట్రిక్యులేషను పరీక్షకు మూడు నెలలలో సిద్ధముగా వచ్చుననియు, ఇపుడు రెండు సంవత్సరముల కాలము వ్యర్థ పుచ్చుచున్న విద్యార్థులు [illegible] తెలిసికొన లేకున్నారనియు నుడివిరి. డిగ్రీల గూర్చి చెప్పుచు, ,,ప్రస్తుతము సంపాదించు డిగ్రీ అని [illegible] కప్పి పుచ్చునట్టి అంగ వస్త్రము. ఒక నెలలో కాలేజియందు చెప్పు విషయములు ఒక గంటలో తెలిసికొనవచ్చును'' అని సెలవిచ్చిరి.

గాంధీ మహాత్ముని సంచారము

మహాత్ముడు రాబోవు [illegible] నెలలు ద్రవిడ రాష్ట్రము, కేరళ, దక్షిణ కన్నడ మండలముల యందు ప్రచారము చేయుదురు. అచ్చటి ప్రాంత నివాసులు ఖద్దరు నిధికి ధనము గూర్చి మహాత్మునికి [illegible]. లభించు నిధి ధనము మహాత్మునికి తృప్తికరముగ నుండవలెను. మైసూరు రాష్ట్రమందలి ప్రజలు [illegible] చేసిరి.

పుట్టుమూగవాడు ఆకస్మికముగ మాట్లాడుట

మసూరీ, ఆను పుట్టు మూగ బాలుడు [illegible], ఆ [illegible] పట్నములో నుండి పెద్ద కేక వేసెను. నాటనుండి వాడు [illegible] మాటలాడ గలుగు చున్నాడు.

చీనా పరిస్థితులు

చియంగ్ కైషేక్ గారి సైన్యము [illegible] నిచ్చిరి. [illegible] ప్రభుత్వము లేకపోయె. ఉత్తర చీనా ప్రభుత్వము [illegible] నిచ్చిరి. [illegible] చీనా సేనలు [illegible] ముఖ్యపట్టణములో [illegible] కలిగియున్నారు. [illegible] తమకు స్వాధీనము చేసిన గాని [illegible] ఇంగ్లీషు వారితో [illegible] గూర్చి [illegible] పరిష్కరింప బడినది.

సంపూర్ణ మద్య నిషేధము

సారాయి దుకాణములు, మత్తు పదార్థములు, మొదలైనవి నిషేధించిన ప్రభుత్వ [illegible] కోట్లు తగ్గు చున్నవి. ఇట్టి లోటు వారి [illegible] విధించిన వ్యాపారము పైనను, [illegible] మొదలగు వానిపైనను, పన్నులు విధించిన [illegible] కోట్లు [illegible], బొంబాయి ప్రభుత్వపు వారి [illegible] తమ [illegible] ప్రకటించిరి.

సురేంద్రనాథ బెనర్జీ త్యాగము

సురేంద్రనాథ బెనర్జీ గారు ,,నా మహా సభకు [illegible] సేవ చేసియున్నాను. [illegible] వ్రాసెను.

పంచములకు దేవాలయములోనికి రానిచ్చుట

హిందూ మహాసభ వారి [illegible] పంచములకు [illegible] దేవాలయములోనికి రాగోరు మన్నారని [illegible] హిందూ మహాసభ కార్యదర్శి గారికి తెలిపెను.

మైసూరునందు సత్యాగ్రహము

,,[illegible]'' ప్రకటింప [illegible]. ప్రభుత్వము [illegible] లేదు. మీరు [illegible] వెంట [illegible] కొనుడి. మెజిస్ట్రేటు గారు [illegible] నిషేధించుచు [illegible] జారీ జేసినను [illegible] కొనసాగించుచున్నారు.

లోకమాన్యుని ప్రస్తావన

మధ్య పరగణాల ప్రభుత్వము వారు లోకమాన్యులకు [illegible] గ్రంథములు [illegible] ప్రకటించిరి. ప్రస్తుత [illegible], అట్టి గ్రంథములు [illegible] నుండి విద్యార్థులయందు దేశభక్తిని పురికొల్పు [illegible] ఉపసంహరించిరి.

భారత శాసన సభ

సభయందు సరిహద్దు రాష్ట్రములందలి హిందువుల [illegible] గురించి ప్రభుత్వ సభ్యునిచే వివరములు తెలుపబడినవి.

సరిహద్దు రాష్ట్రము లందలి హిందువులు

[illegible] సరిహద్దు రాష్ట్రములకు వ్యాపించెను. [illegible] హిందువుల [illegible] వారిని [illegible] మహమ్మదీయ [illegible] హిందువుల [illegible] గాని మహమ్మదీయ [illegible] రక్షించిరి. హిందువులు [illegible] ప్రభుత్వమువారు [illegible] పంపించుచు మహమ్మదీయుల దౌర్జన్యము [illegible] చెప్పిరి.

వస్త్ర ప్రచార మహాసభ

బొంబాయి [illegible] విద్యాలయమున వస్త్ర ప్రచార మహాసభ జరిగెను. [illegible] ఆత్మ గౌరవము [illegible] పరిశోధన [illegible], ఇదియే [illegible] విజ్ఞాన విషయము [illegible] స్వరాజ్యము పొందవలెనని [illegible], కలకత్తా విశ్వవిద్యాలయపు [illegible] పట్టభద్రులను [illegible] చెప్పిరి.

౫ వేల కార్మికుల హర్తాళము

కోయంబుత్తూరునందు నేత యంత్రముల ౫ వేల కార్మికులు పని మానుకొనిరి. వీరు మిల్లులయందే యుండి వెలుపలికి వచ్చుటకు నిరాకరించిరి. ౧౦౦ పోలీసు భటులు కాపలా కాయుచున్నారు.

తెలుగు [illegible] విధానము

[illegible] ప్రకటించి [illegible]. దానిని [illegible] ప్రభుత్వము [illegible] ప్రకటింప బడినది.

[illegible] అల్లరి

[illegible] కలిగెను.

[illegible] సందేశము

[illegible] ,,[illegible]'' పత్రికకు సందేశము [illegible].

[illegible] ప్రేమించుదును. [illegible] వేదాంత, [illegible] విషయము [illegible] ప్రకటించుచున్నాను. [illegible] కోరుచున్నాను.

ఆంధ్ర [illegible] మహాసభ

ఆగస్టు [illegible] తేదీ [illegible] బొంబాయి [illegible] జరిగెను.

[illegible] యుద్ధోద్యమ

,,[illegible] ప్రయత్నము [illegible] రాజకీయ [illegible] ప్రతి [illegible] స్వాతంత్ర్యము [illegible] హిందూ మహమ్మదీయ [illegible] కలిసి [illegible] ఏకమై [illegible] కర్తవ్యము. [illegible] సాత్విక [illegible] ముందు [illegible] మరియొక కార్యక్రమము లేదు.''

గోలకొండ పత్రిక

ప్రభవనామ సంవత్సర శ్రావణ బ॥ ౧౨

బుధవారము

దీనబంధు ఆండ్రూసు

సి. యఫ్. ఆండ్రూసుగారు తాము పది నెలలుగా దక్షిణ ఆఫ్రికా హైందవుల హక్కులకై శ్రమించి శనివారమునాడు బొంబాయి చేరిరి. దక్షిణ ఆఫ్రికాలో సుమారు ౬౦ సంవత్సరముల నుండి భారతీయులు చాల కష్టముల పాలైన సంగతి జగద్విఖ్యాతము. ఒక సంవత్సరమునుండి దక్షిణ ఆఫ్రికాలోని ప్రభుత్వమువారిని భారతీయులకు వారి హక్కులు నిచ్చునటుల జేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. దీని కొఱకై పాటుబడినవారనేకులు గలరు. మహాత్మా గాంధీ ఆఫ్రికా దేశములో అనేక సంవత్సరము లుండి భారతీయుల కొరకై జైలులోనుండి, ఆఫ్రికా దొరలచే దెబ్బలుతిని, అవమానింపబడి, యనేక కష్టములకు పాలైరి. మొదట నిచ్చటనే వీరు తమ సత్యాగ్రహాస్త్రమును ప్రయోగించినది. శ్రీనివాస శాస్త్రి, సరోజినీ దేవి, మున్నగు వారనేకులును మన భారత సోదరుల కష్ట సుఖముల నరసికొనుచున్నారు.

ఆంగ్లేయులలో నిర్ణయము మాత్రమే దక్షిణాఫ్రికా భారతీయుల పక్షమై పాటు పడిన వారు, పోలక్ అను నాంగ్లేయుడు కొంతకాల మాఫ్రికాలో గాంధీగారితో నుండి చాల సహాయమును చేసినను సి. యఫ్ ఆండ్రూసు గారివలె పాటుపడిన వారింకొకరున్లేరనవచ్చును. దక్షిణాఫ్రికా భారతీయుల చరిత్రను వ్రాయువారు గోఖలే, గాంధీ, ఆండ్రూసుగార్ల ప్రశంస తప్పక చేయవలసి వచ్చును.

సి. యఫ్. ఆండ్రూసు నిజమైన క్రైస్తవుడు. ఆంగ్లేయులు సాధారణముగా అధికార ప్రియులు. కాని సి. యఫ్. ఆండ్రూసు అటువంటివారు కారు. వారత్యంత ప్రేమ పూరితులు. వారికి జాతి ప్రధానముకాదు. ప్రపంచమండలి సర్వ వర్ణములవారిని సర్వ మతముల వారిని, జాతి మత వివక్షత లేక యేక దృష్టితో చూచువారు. వీరు ౧౯౦౪ వ సంవత్సరములో హిందూస్థానమునకు పాద్రీగా అనగా క్రైస్తవ మత బోధకులుగా వచ్చిరి. కాని కొంతకాలము హైందవులలో నివసించిన పిమ్మట వీరి యాదర్శములు మారిపోయెను. భారతీయులను, అందు కార్మికులను వీరు తన సోదరులకన్న నెక్కుడు ప్రీతితో చూచుచున్నారు. మొదలు వీరు రవీంద్ర నాథుని యాశ్రమములో నుండి వారికి శిష్యులై వారిని „గురుదేవుని" గా భావించుచున్నారు. పిమ్మట వీరు మహాత్మా గాంధీగారి యుపదేశములకు లోనైరి. భారతీయ నాయకులలో వీరిద్దఱకన్న నెక్కుడు నింకెవ్వరును ఆండ్రూసునకు పూజ్యులు లేరు. దక్షిణాఫ్రికా ఆంగ్లేయులు ఆండ్రూసు „నల్ల కూలీల" గు భారతీయుల పక్షము వాదించుట సహించని వారు. ఒక మారు వీరు ఆఫ్రికాలో ప్రయాణము చేయుచుండగా కొందఱు నీచులు వీరి గడ్డమును బట్టి లాగి యవమాన పఱుచ జూచిరి. కాని శాంతిదూత యగు నీ ఆండ్రూసు వారిపై కినియక తన విషయమై యాగ్రహించిన స్నేహితుల రౌద్రమును శాంతింపజేసిన సాత్వికోత్తములు.

దక్షిణాఫ్రికా పరిస్థితులింకను సందేహాస్పదములుగా నున్నవి. ఒక తీవ్రపార్టీ భారతీయులకు వ్యతిరేకముగా నున్నది. అయినను ఆండ్రూసు ఏ మాత్రమును జంకక, యాశవదలక భారతీయులకు ఆంగ్లేయులకు సంధికుదురునట్లు పాటు పడుచున్నారు. ఇది చాల సందిగ్ధ సమయము. ఇంతలో దక్షిణాఫ్రికా ప్రభుత్వముచే తీర్మానింపబడు విషయములు భావికాలమున భారతీయుల మేలుకో లేక నష్టమునకో కారణములైనవగును. ఈ తరుణమున హిందూస్థానమందు ప్రభుత్వమును, ప్రజలును, ప్రజాసంస్థలును, తమ తమ శక్తులను పూర్తిగా వెల్లడి పఱచవలెను సి యఫ్ ఆండ్రూసు గారికి సంపూర్ణ సహాయముచేసినంగాని వారు దక్షిణాఫ్రికా భారతీయుల సేవ చేయ జాలరు

పత్రికా స్వీకారము

అభ్యుదయ:—మాసపత్రిక సంపాదకులు జొన్నగడ్డ వేంకట రాధాకృష్ణయ్య కొచ్చెర్లకోట కామేశ్వరరావు గార్లు. సంవత్సర చందా రు. ౩. కార్యస్థానము రాజమహేంద్రవరము. మొత్తము ౫౨ పుటలు.

ఇందు ఖండకావ్యములును, కల్పనా కథలును ప్రకటింపబడును. ఆగస్టు సంచికయందు మూడు, కథలు సంపూర్తిగ నున్నవి.

యాదవ:—పక్షపత్రిక సంపాదకులు డాక్టరు డి. గోవిందరాజులుగారు. సంవత్సర చందా రు. ౩. కార్యస్థానము గౌతమ బుద్ధాశ్రమము, బెజవాడ.

ఇది ప్రజాహిత పక్షపత్రిక. ముఖ్యముగ యాదవసంఘ పురోవృద్ధి పాటుబడును „ఈ పత్రిక యితర పత్రికలనుగాని, సంఘములనుగాని, నిష్ఠురముగ విమర్శించుటకునిందించుటకు ప్రాపించియుండ లేనిదియు. సంపాదకులు వ్రాయుచున్నారు.

న్యాయస్థాన వార్తలు

ఫౌజ్దారి బల్లా

ఆగస్టు ౨౨ తేది సోమవారమునాడు షర్ఫుద్దీన్ అనువాడు మోసము నేరముక్రింద పోలీసు వారిచే చాలాను చేయబడి తేబడెను. అభియోగము గూర్చిన విషయములివి. షర్ఫుద్దీన్ అనువాడు హైకోర్టునందు నకలు నవీసుగా నుండెను. ౧౩౩౭ హాకిం సయ్యదు హుసేన్ అనువాడు జుడిషల్ పరీక్షయందు కృతార్థుడయ్యెను. ఇది జరిగిన కొన్ని దినములకు మరణించెను. నిందితుడు తనపేరు సయ్యదు హుసేన్ ఉర్ఫు షర్ఫుద్దీన్ అని చెప్పి జుడిషల్ పరీక్ష సర్టిఫికెటు కొఱకు దరుఖాస్తు పెట్టుకొనెను. ఇది పొందిన పిదప హైకోర్టు కార్యదర్శివద్ద వకాలత్ సనదు కొఱకు దరుఖాస్తు నిచ్చెను. వివరములు కోరబడెను. దీనివలన నిజసంగతి బయటబడెను. ముఖతీష బయాను అయినది. దానిపైన అడ్డు సవాళ్లు వేయబడెను.

స్థానిక వృత్తాంతములు

రెడ్డి హాస్టలులో శ్రీకృష్ణజయంతి

శ్రీకృష్ణ జన్మాష్టమినాడు రెడ్డి హాస్టలులో విద్యార్థులందరు కలిసి మంచి యుత్సవము చేసిరి. బోర్డింగులో చదివి వైద్యమందు కృతార్థులయిన డాక్టరు రామకృష్ణారెడ్డిగారు బాగుగా చిత్రించిన శ్రీకృష్ణ భగవానుల పెద్ద పటమునకు టెంకాయ మట్టల చేతను అరటిచెట్లను, తీవెలచేతను వివిధ పుష్పములచేతను నలంకరించి యుంచిరి. రెడ్డి కమిటీవారిని పూర్వపు విద్యార్థులను (Oldboys) విద్యార్థు లాహ్వానించి యుండిరి. రాత్రి ౯ గంటలకు విద్యార్థిసభ ప్రారంభ మయ్యెను. ప్రతాపరెడ్డి అగ్రాసనాధిపతిగా నెన్ను కొనబడెను. పి వి నరసింహా రెడ్డిగారును, సుదర్శన రెడ్డిగారును ప్రార్థన చేసిరి. పిమ్మట యం. లక్ష్మారెడ్డి, నరసారెడ్డి, హరిశ్చంద్రారెడ్డి, రామారెడ్డిగార్లు శ్రీకృష్ణుని జీవితమును, అందలి విశేషములను వెల్లడించిరి తర్వాత రామచంద్ర నాయకు బారిస్టరుగారు విద్యార్థుల కోరికపై తన ,,గులాబీ తెలంగాణాలోనే బోధప్రదమగు నుపన్యాస మిచ్చిరి. వీరు తెనుగులో మాట్లాడుచు ,,భగవద్గీతను ప్రతిహిందూ విద్యార్థి చదవకుండిన నతడు తన హిందూత్వము స్థాపించుకొన జాలడు” అని సెలవిచ్చిరి. పిమ్మట వారు హాస్టలులోని ప్రతి విద్యార్థికిని నొక భగవద్గీత యుచితముగా నిత్తుమనియు, దానికై ౧౫౦ రూపాయీలు ఇత్తుమనియు, ముందు కృష్ణజయంతి నాటికి విద్యార్థులకు భగవద్గీతలోని మొదటి రెండ ధ్యాయములు పరీక్షించి యందుత్తీర్ణుడైన మొదటివానికి ఒక బంగారు పతక మిత్తుమనియు వాగ్దానము చేసిరి. వీరి యౌదార్యమునకు విద్యార్థులపై గల ప్రీతికిని బోర్డింగు కమిటీవారు మిగుల కొనియాడిరి.

,,గణపతి మేలా” యని యొట్లు ప్రాముఖ్యముగ గణపత్యుత్సవములు మహారాష్ట్రులు చేయుదురు. కాని యేలనో వారు శ్రీ కృష్ణునికి ప్రాముఖ్యత నొసగ లేరు. ఆంధ్రులలో గణపత్యుత్సవముల వంటి మేలా లేవియును లేవు శ్రీకృష్ణ జయంతిని ఆంధ్రులు హాస్టలు విద్యార్థులరీతి ప్రతి సంవత్సరము నుత్సవము చేసి తత్సమయమున భగవద్గీతా ప్రచారము చేయుట చాల లాభప్రదముగా నుండును.

సవరణ

మా పత్రిక (౨౬) వ సంచికయందు రాజాపేట తహసీల్దారుగారు మార్చబడినారనియు ,,వీరితో లంచముల పీడ తొలగినదనియు గ్రామాధికారులును రైతులును, సంతసించు చున్నారు” అని వ్రాయబడి యుండెను. ఈవార్త పొరపాటున వేయబడినది. ఇదనా లేని సమయమున పత్రికలోని కెక్కినది. తహసీల్దారెవరో, వారెట్టివారో, యను విషయములు నాకే మాత్రమును తెలియదు. ఇట్టివార్త ప్రకటింపబడి నందులకు నాకు చాల విచారము కలిగినది. ఈవార్త నిరాధార మైనదనియు, నసత్య మైనదనియు, పాఠకులు గ్రహింతురుగాక

సు. ప్రతాపరెడ్డి

సివిలు సర్వీసు పోటీ పరీక్ష

ఈ పరీక్ష అర్థిక శాఖా కార్యాలయమున ఆగస్టు ౨౯, ౩౦ తేదులయందు జరుగును. లోగా సెలెక్టు చేయబడిన ౩౬. విద్యార్థులు పరీక్షింపబడుదురు,

పరస్పర మార్పులు

అమ్మాపురు మున్సిఫులగు రాజమోహన లాలుగారియొక్కయు, ఫౌజ్దారి బల్దా వాలుగవ నాజిం లగు మీరు హష్మతలీ సా॥ పరస్పర మార్పు అంగీకరింపబడినది.

తపాలా శాఖా ప్రకటన

టప్పాఖాన సింగరేణి (వరంగల్లు జిల్లా) పేరు ,,టప్పాఖాన కారేపల్లి స్టేషన్” అని నిర్ణయించబడినది. ఇక ముందు ఉత్తరములు మొదలగు వాని పైన సింగరేణికి బదులు, కారేపల్లి స్టేషన్ అని వ్రాయవలయును.

రెసిడెన్సీ బజారుల కమీటీ

విదేశ సారాయి నమ్మ దుకాణము పెట్టుటకై యిచ్చిన దరఖాస్తు ఆమోదింపబడలేదు. ఇప్పుడున్న సారాయి దుకాణముల సంఖ్యకన్న హెచ్చుచేయ కూడదనియే దీనికి కారణము. వీని సంఖ్య తగ్గించవలయునని సభ్యులు అభిప్రాయపడిరి. మొత్తముపైన 3 విదేశీయ సారాయి దుకాణములు, ౨౫ సారాయి కల్లు దుకాణములుండవలయునని తీర్మానింపబడినది, సేంటుజార్జి గ్రామరు స్కూలు గ్రాంటునందు రు ౨౦౦ హెచ్చించుటకు రెసిడెన్సీ బజారులోని ఇద్దరు విద్యార్థులకు విద్యార్థి వేతనము లొసంగిన పై గ్రాంటు హెచ్చింపబడునని సూచింపబడెను. ఉస్మానుసాగరు హిమాయత్ సాగరు రిజర్వాయరు నుండి రెసిడెన్సీ బజారులకు మూడు లక్షల గ్యాలనుల నీరు సప్లై చేయుటకును కోరబడెను. నిజాం ప్రభుత్వము వారి పద్ధతులు అంగీకరించబడెను. వాటరు టాక్సు తగ్గించుటకై రెసిడెంటుగారి వద్ద దరఖాస్తు నిచ్చుటకై తీర్మానింపబడినది,

ఇంతియుకాక నిజాం ప్రభుత్వ పురపారిశుద్ధ్య సంఘ కార్యదర్శి సూచన ప్రకారము రెసిడెన్సీ బజారులలో నున్న సైకిళ్లకు నంబరు వేయుటకును, నంబరుప్లేటు ఉచితముగ నిచ్చుటకును తీర్మానింప బడినది,

ప్రభువుగారి ఫర్మాను

న్యాయరక్షక శాఖల కార్యదర్శులగు నవాబు జుల్కదరుజంగు బహాదురుకును, సైనిక శాఖా మంత్రులగు నవాబు అకీలుజంగు బహాదురుకును నెలకు రెండు వేల రూపాయల వేతనమొసగుటకు ప్రభువుగా రాజ్ఞాపించిరి.

ఉపహారవిందు

హైకోర్టు న్యాయవాదుల పక్షమున రేపు సాయంత్రి ౫ గంటలకు హైకోర్టునందు న్యాయమూర్తి గిరిరావు, పండిత కేశవరావుగార్ల గౌరవార్థ ముపహార విందొసగబడును.

ప్రధాన న్యాయమూర్తి

నవాబు మిర్జాయారుజంగు బహదురు ఉద్యోగకాల పరిమితి పూర్తి యయిన తేదినుండి మరిరెండు సంవత్సరముల యుద్యోగ కాలము పొడగింప బడినది.

మంత్రుల మార్పులు

న్యాయశాఖ మంత్రులగు నవాబు సర్ అమీను జంగు బహదురు పేష్కారు ఆగుదురనియు, నవాబు లుత్ఫుద్దౌలా బహదురు న్యాయశాఖ మంత్రులగుదురనియు సేషనలు హెరల్డు పత్రిక వ్రాయుచున్నది.

సరుకసు రాంగారి సర్కసు

గత మంగళవారము నాడు మహారాజా కృష్ణప్రసాదు బహదురు రెండుమినస్సల్లనత్ సర్కసు వీక్షించిరి. సర్కసు యజమానులకు బంగారు పతకమును, మేనేజరు గారికి వెండి గడియారమును, ఇతర భాగ కీయ అర్టిస్టులకు అయిదు వెండి పతకములు నిచ్చిరి. సర్కసు యజమానులు దినదినము నూతన ప్రదర్శనములు చూపుచున్నారు. ఇపుడు మోటారు సైకిలును సైడుకారుతో నాకించ బడుచున్నది. ఇట్టిది చూచుట కిదియే మొదటిసారి,

కాలమాన నివేదిక

ఆగస్టు ౨౦ తేది కంతమగు వారమున బీదరు, రాయచూరు, గుల్బర్గా, రాయచూరు జిల్లాలలోని కొన్ని తాలూకాలలో తప్ప మిగత ప్రదేశములందు తగు వర్షము కురిసినది. సగటున ౧. ౨౫ ఇంచులు. పునాస పైరులు రాయచూరు, ఉస్మానాబాదులోని కొన్ని తాలూకాలలో తప్ప ఇతరచోట్ల బాగుగ నున్నవి. కలుపు జరుగుచున్నది అమిదపురుగు మహబూబునగరు, నల్లగొండ, జిల్లాల కొన్ని తాలూకాలలో పురుగు వలన చాలనష్టము కలుగుచున్నది. వరిపైరు బాగుగ నున్నది. పశువ్యాధి నాందేడు, రాయచూరు బీదరు, మహబూబునగరు, వరంగల్లు, ఆదిలాబాదు, కరీంనగరు జిల్లాలలో అంటచట గలదు. సహాయపు పనులయందు నిత్యము ౧౫౯౫౫ కూలివాండ్రు పనిచేయు చున్నారు. ౨౩౦౪ గురికి సింధనూరు (రాయచూరు) నందు ఉచిత సహాయము చేయబడినది.

జొన్నపంట

ఈ సంవత్సరము ఈ పైరు ౩౧౨౫౮౦౬ ఎకరములు సేద్యము చేయబడినది. గత సంవత్సరముకన్న ౯౫౧౨౫౩ ఎకరములు హెచ్చు. క్రిమికీట కారణము కాల మనుకూలముగ నుండుటయే. పైరు బాగుగ వృద్ధి నొందుచున్నది.

ఉస్మానియా ఎల్. ఎల్. బి. లు

వీరు న్యాయవాది సనదు నొందుటకు రు ౫౦ ప్రతి సంవత్సరము చెల్లించిన సనదు నొసంగుటకు ప్రభువుగా రాజ్ఞాపించిరి.

గ్రామసమాచారములు

మంథెన

(స్వకీయ విలేఖరి)

కలరాతగ్గినది గ్రామమంతయు చల్లగానున్నది

మొన్నటినుండి యిచ్చట యొక బ్రాహ్మణ స్త్రీ ,,పూనకము'' ఆరంభించినది. తానొక పోచమ్మ ననియు, గ్రామ దేవతననియు, తన కొలుపునకై పశు బలుల నొసగవలెనని [illegible] ఈ యూరి వారు బలుల నొసంగుట మానినందున తనకీయూరి వారిపై కోపము కలిగినదనియు, నందువల్లనే తన [illegible] గ్రామ [illegible] కలరా [illegible] గ్రామము నందే యీ విధ్వంసము చేసెదననియు, మరియేమేమో [illegible] పలుకుచున్నది. మూఢాచార పరాయణులగు కొందరు స్త్రీ పురుషులు, కేలుమోడ్చి, మొక్కులు [illegible] యుండు నానేక విధముల [illegible]చున్నారు. లేమను సంతానము కలుగుటయు కొందఱును, ధర్మములు [illegible] కొందఱు, మరియేమేమో కోరి [illegible] పోవుచున్నారు. [illegible] నవూన [illegible] కలరా [illegible] మొదలగు [illegible] చేయు [illegible], గుంపులు [illegible] పోవుచుండుట జూచి, వారికి [illegible] యములకన్న [illegible] ప్రలాపములపై నెంత యె [illegible] ప్రవర్తించె తెలియును.

పంబాల వారి [illegible] యొకరు [illegible] కేమల [illegible] ,,[illegible]'' ఎక్కడనో [illegible] మేకలు [illegible] మాతల్లి [illegible] వారి [illegible] న్నారు. గ్రామస్తుల [illegible] చేయించి [illegible] మేకలను [illegible] వాని బలియిచ్చి తమ [illegible] అహింసా ధర్మ పరాయణులగు బ్రాహ్మణులును, కోమట్లును, [illegible] [illegible] వెలకొల్పిన [illegible] నాచారములకు లోనై [illegible] యిట్టి కార్యములు ప్రోత్సహించుట [illegible] [illegible] ఇట్టివారే [illegible] [illegible] ప్రాయ [illegible] ఈశ్వరుడు జనులనిట్టి మూఢాచారముల నుండి [illegible]!!

అమాయకురాండ్రు స్త్రీలు

[illegible] నెలల క్రిందట [illegible] సన్యాసి [illegible] అసన్యాసి [illegible] నవాబ [illegible] సన్యాసి [illegible] స్వస్థ [illegible] నము [illegible] అటులే స్త్రీ [illegible] కుమారుని [illegible] [illegible] స్త్రీలు [illegible] నిట్టి [illegible] తెలియుచున్నది. [illegible]

మనెట్టి పనులకైనను [illegible] ఈశ్వరుడు [illegible] యజ్ఞానమును [illegible] మూఢాచారములను [illegible] వినాశమునకై [illegible]

శతావధానము

ఈ నెల ౧౮వ తారీఖున కరీంనగరము జిల్లా సిరిసిల్ల గ్రామములో కవితరని [illegible] దాంకితులగు బ్ర౹౹ శ్రీ౹౹ జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి గారిచే మ౹౹ రా౹౹ శ్రీ చెన్నమనేని వెంకట [illegible] రావు దేశాయిగారి సద్గృహములో శతావధాన సభ చేయ బడినది. శ్రీవారి [illegible] ధారణా విశేషములను సభ్యులా నందించిరి. వారికి ,,[illegible]'' యను బిరుద [illegible]. మ౹౹ రా౹౹ శ్రీ చెన్నమనేని వెంకట [illegible] రావుగారి [illegible] క్రింద సభ్యులు శ్రీ వారికి [illegible] బహుమానము [illegible] భాషా ప్రోత్సాహకరణమును, పండితోల్లాస కరణమును నగు నిట్టి సత్కార్యముల జేయుచుండు మ౹౹ రా౹౹ శ్రీ దేశాయిగారికి [illegible]నందము గలుగుటయు మే [illegible] యు సంతసించుచున్నారము. [illegible] బుద్ధి విశేషమున [illegible] దేశాయిగారికి [illegible] ఆయురారోగ్యములనిచ్చి [illegible] గాక యని ప్రార్థించుచున్నారము.

శ్రీకృష్ణ జన్మోత్సవము

ఈ యూరి [illegible] మ౹౹ రా౹౹ [illegible] గారి రామస్వామి ([illegible]) గారు గత సంవత్సరము [illegible] ఈయేడును గూడ నీ యుత్సవమును జరిపించిరి. ఇచ్చటి ప్రముఖులు [illegible]. సుమారు [illegible] మంది జనులు వచ్చియుండిరి. ఈ యుత్సవము శ్రీకృష్ణ పరమాత్ముని [illegible], వారే [illegible] మ౹౹ రా౹౹ [illegible] గారును, మ౹౹ రా౹౹ శ్రీ [illegible] ప్రబోధ చంద్రిక సంపాదకులు గారును, కృష్ణావతారమును గురించియు, మహాపురుషుల జీవిత చరిత్రము [illegible] గురించియు విపులముగా సంభాషించిరి.

[illegible] పాలు, పెరుగు, అటుకులు [illegible] గట్టించి [illegible] బడెను [illegible] గెలిచినవారికి బహుమానము [illegible] బడెను. [illegible] ప్రసాదము [illegible] బడిన [illegible] యుత్సవము [illegible]గా ముగిసెను.

[illegible] యుత్సవమునందు మహమ్మదీయ [illegible] లు కూడ యుత్సాహముతో పాల్గొనిరి

ఇట్లు

ఆంధ్రభాషాభి [illegible]

సిరిసిల్ల.

బాల్కొండ

(స్వకీయ విలేఖరి)

శనివారము భజన సంఘము

ఈ సంఘమువారు [illegible] నిన్న [illegible] శ్రావణ శు౹౹ ౧౩ నాడు తాలూకా [illegible]లో ఆంధ్రభాషాభిమానులగు శ్రీ శ్రీ [illegible] వెంకట [illegible]రెడ్డి దేశాయిగారి యాధిపత్యమున ఒక బహిరంగసభ [illegible] ఇట్టిసభకు విద్యాధికులగు శ్రీ [illegible]రావు, మరియు శ్రీ [illegible]

[illegible] ప్రేక్షకులచే సభనిండి [illegible] దెను. అధ్యక్షులగు శ్రీ దేశాయిగారు ఈ దినమున [illegible] సంఘము వారికి బోధించిరి. [illegible] [illegible] కలిపించు [illegible] కొంతకాలము [illegible] [illegible] ప్రబోధించిరి. [illegible] సంఘము వారు [illegible] నియ మిత [illegible] ప్రయాణమై [illegible] జయ ధ్వనులతో శుభముగ ముగిసెను.

ఆంధ్ర మహాసభాధ్యక్షుడు

రాబోవు ఆంధ్ర మహాసభ కధ్యక్షులుగ సూచింపబడిన వారిలో శ్రీయుత మాడపాటి హనుమంతరావు పంతులుగారొక [illegible] యని సంతసించుచున్నాము. ఆంధ్ర ప్రపంచమున నూతన ప్రకాశమును వ్యాపింపజేసి, నిజాంరాష్ట్రాంధ్రుల యభివృద్ధికి నిరంతరము కృషి సల్పుచుండు నాయకులలో వీరొకరు. గతించిన [illegible] సం౹౹ నుండి వీరు దీక్షగా నాంధ్ర వాఙ్మయ [illegible] నిజాం రాష్ట్రమున [illegible] చున్నారు. వీరి వాఙ్మయ విజ్ఞానము, వీరి పవిత్రము, దేశాభిమానము, దీనజన సహాయము, పరోపకార చింతన, [illegible] నిజాం రాష్ట్రాంధ్ర సోదరులకేగాక బ్రిటిషు ఆంధ్ర సోదరు లకు నెరుకయే. ఆంధ్ర, కృష్ణా పత్రికలు సైతము శ్రీ రావుగారి [illegible] విషయముల సభినందించుచున్నవి. మన బ్రిటిషు ఆంధ్ర సోదరులుకూడ శ్రీ రావుగారిని రాబోవు ఆంధ్ర మహాసభ కధ్యక్షునిగ నంగీకరించెదరని మా దృఢ విశ్వాసము. ఇందు బ్రిటిషు ఆంధ్ర సోదరుల యాదర ణము, నిజాం రాష్ట్రాంధ్రుల యోగ్యతయు, [illegible] ఈ యవకాశము శ్రీయుత రావు గారికి లభింప వలెనని మా మనః పూర్వకాశ యము.

విధేయుడు

విద్యాభూషణ.

నోటీసు

నిజామాబాదు డిస్ట్రిక్టు మునసిఫ్ గారి కోర్టులో

[illegible] నెం 310 సం౹౹ 1927

ఆంజనేయులు	బట్టల [illegible]	[illegible]
చిక్కా [illegible]	నిజామాబాదు	[illegible]

Versus

1\. [illegible] [illegible] [illegible]

2 [illegible]రావు [illegible] [illegible].

ప్రతివాదులు

ఇందు మూల్యముగ ప్రతివాదులకు తెలియజేయునదేమన ఖాతాబాకీ క్రింద హాలీ రూ౹౹ 156—18—8 లకు ప్రతి వాదులపైన వాదులు తెచ్చిన దావా 3 సెప్టెంబరు 1927న విచారణకు వాయిదా వేయబడినది ప్రతి వాదులు హాజరు కానియెడల [illegible] విచారింప బడును.

నిజామాబాదు 28—8—27 } [illegible] సూర్యనారాయణరావు బి. ఎ. బి. యల్., వాదుల వకీలు.

ఇక శాసన సభలందు విశ్వాసమాగల వారందరును, శాసన సభల ప్రవేశించి, సహాకార మొనర్చు చున్నా మని నిష్కపటముగ నంగీకరించి తమ అంతః కలహ ముల విడనాడి ఒక్క ప్రజా పక్షముగ నేర్పడ వలె నని గోరుచున్నాము. అన్ని సంఘముల వారును, అన్ని రాజకీయ పక్షముల వారును, భారత జాతీయ మహాస భయందు చేరి బలపరచి, దానిని నిజముగ సమస్త భారత ప్రజాసంస్థగ నొనర్ప వలెనని ప్రార్థించుచున్నాము. ఇంతవరకును మనచే నిర్లక్ష్య మొనర్పబడిన కార్మికుల సౌఖ్యము కొరకు శ్రద్ధ వహింప వలెను. స్వరాజ్య ప్రభుత్వ స్వరూపమును త్వరలో నిర్వహింప వలెనని సలహా నొసగుచున్నాము.

ఆంధ్రవిజ్ఞాన ప్రియులకు

విజ్ఞాపనము

ఆంధ్రుల పూర్వ విజ్ఞానము చాల నశించినది. ఇంకను నశించుచున్నది. అనేక తాళపత్ర గ్రంధములు శిథిలమై పోయినవి. ఉన్నట్టి వానిని గూడ గొందఱు భక్తులు తమ యిండ్లలోని తాళపత్ర గ్రంధములు చెదరి కొట్టి క్రింద బడిన విద్యాధిదేవత కంటయపచారమగునోయని సరస్వతిని గంగలో గలుపుచుందురు. కొందఱు ప్రతిదసరా పండుగలో నుమ్మదలిపి పూజచేతురు కాని సరస్వతికి దృష్టిదోషము తగులునేమోయని పర్దాలోపలనే యుంచి యితరు లెంతవేడిన నా గ్రంధముల చూపించరు. ప్రకృతము చెప్పవచ్చునదేమన హైద్రాబాదులోని రెడ్డిహాస్టలులోని రెడ్డి గ్రంథాలయము ఎంతలో బహిరంగము చేయుచున్నాము. ఈ గ్రంథాలయములో తాళపత్రగ్రంధములును, శాసన ప్రతులును, పూర్వకాలపు ఆయుధములును, మన్నగు నిట్టివానిని సమకూర్పం దలంచినారము. దీని కాంధ్రులెల్లరు తోడ్పడ ప్రార్థితులు.

తాళపత్ర గ్రంధముల పరిశోధనకు నిజాము రాష్ట్రము చాల అనువైనస్థలము. అనేక యుత్తమ గ్రంధము లిచ్చటనే దొఱకినవి. ఆంధ్ర సంస్థానముల లో ననేక తాళపత్ర గ్రంధములున్నవని తెలియుచున్నది. గద్వాల, వనపర్తి, ఆనెగొంది సంస్థానములలో శ్రేష్ఠమైన గ్రంధము లున్నవట. యిటులే, యితర సంస్థానము లందుండ వచ్చును. మఱియు నియోగులు, రెడ్లు, మున్నగువారి యిండ్లలో ననేకము లు దొఱక గలవు. కావున వీరందఱు తమ దగ్గరనుండు తాళపత్ర గ్రంధములను మాకు పంపి సాయపడ గలరని ప్రార్థన. అట్లు మాకు సాయపడువారి పేరులు పత్రికలలో ప్రకటించుదుము, మఱియు నా గ్రంధములలో ప్రచురణ యోగ్యము లగువానిని ప్రచురించి, కొన్ని ముద్రితప్రతులు గ్రంధముపంపిన వారికీయగలము. తాటియాకుల గ్రంధములను మాకు పూర్తిగా నీయ గోరనివారు ప్రతులు మాకు పంపిన వానిని యెత్తి వ్రాయించి మరల పంపగలము. ఇదే ప్రకారము సంస్థానాధిపతులదగ్గఱ పూర్వపు టాయుధములున్నవి. మాకుకొన్ని ప్రసాదించిన కృతజ్ఞులమై యుందుము. ఈ ప్రయత్నము ఒక ప్రత్యేక సంఘమునకు చేరినదని తలపకూడదు. విజ్ఞాన మొకరిసొమ్ము కాదు. అని యందఱకును జెందినది. కావున మా యుద్యమము సంకుచితాభిప్రాయముతో కూడినది కాదని గ్రహించి, యందఱును మాచేయు కృషికి తోడ్పడ గలరని ప్రార్థన

ఇట్లు
సురవరము ప్రతాపరెడ్డి సెక్రటరీ,
రెడ్డిహాస్టల్ హైద్రాబాదు దక్కన్

రెడ్డికుల నిర్ణయచంద్రిక

ఈ గ్రంధము సిద్ధమైనది. ౧౫ దినములలో వెలువడ గలదు. ౨౦౦౦ ప్రతులు అచ్చు అయినవి.

పుస్తక వ్యాపారులు గమనింపుడు

ఈ గ్రంధమందు గ్రంధమాల వారును, పుస్తకములమ్మువారును మాత్రమే పంపు ప్రకటనలు వేయబడును. ఇతరములు వేయబడవు.

త్వరపడుడు!

౧౫ దినములు మాత్రమే అవధి. పిమ్మట ప్రకటనలు వేయబడవు.


చాలచౌక!! చాలచౌక!!!

వ్యాపారుల అనుకూలము కొఱకై యీ గ్రంధమందలి రేట్లు చాలచౌకగా నేర్పాటు చేయబడినవి. ఈ గ్రంధము సింగల్‌క్రౌను సైజులో నున్నది. ప్రకటను రేట్లు ఈక్రింద నుదహరించిన ప్రకారము గలవు.

౧. పుట	రూపాయిలు ౨౫
అర్ధపుట	,, ౧౪
పావుపుట	,, ౮

మేనేజరు
గోలకొండ పత్రిక ప్రూపుబజారు
హైద్రాబాదు (దక్కన్.)

మూడింటికి రూ 11—12—0 అణాలు మాత్రమే ఈ తరుణమును పోగొట్టుకొనకుము. ఒక్కొక్కరకి



తగినట్టి గ్యారంటీ యివ్వబడును, లేనిచో మీరాక్కము తిరిగి నివ్వబడును.

1. „మ్యారేజా” 22 క్యారటు రోల్డుగోల్డు రిష్టువాచు. చిన్నగా నుండును. చేతికి సుందరముగ నుండును.

సాధారణమైన వెల రు ౯—౦—౦

2. కేబు గడియారము. వాదుటకంది ముగా నుండును

సాధారణ ధర రూ ౫—౭—౦

3. నికల్ గడియారము అలారము కలది 4½ అంగుళముల అద్దముకలది అలారము గంటలు బాగుగ గొట్టును, ప్రతియింట నుండతగినది.

సాధారణ ధర రు ౬—0—0

అన్నిటికిని ౫ సం॥ గ్యారంటీ నివ్వబడును.

ఇప్పుడు మేము ఈ మూడింటికి రూ ౧౪—౧౨—౦ నిర్ణయించితిమి. పోస్టేజి ప్రత్యేకము 0—12—0

క్యానేడియన్ వాచ్ పీపుల్

జార్జిటౌన్ మద్రాసు.

గ్రామఫోను

ధర రు ౧౧—౧౨—౦



బొమ్మలో మాదిరి చిన్నసైజు గ్రామఫోను, సులువుగా తీసికొనిపోవచ్చును. బహు అందమైనది శ్రోత్రపేయము. సామాన్యముగా నున్న భాగములను పాడును. మా తనముగా కనిపెట్టబడినది దవుక మిక్కిలి ఉపయోగకరం చాలకాలము పని చేయగలదు. ఈ గ్రామఫోను మూడియయినను పనికివచ్చును బలము గల మెకానిజము గలది. రెస్యూటేబును, సౌండు బాక్సు టల్ హారన్ గలిగియుండును. పెద్ద సమావేశమున కయినను చక్కగా పాడి వినిపింప గలదు. అందము గా రంగు వేయబడినది.

ఒక గ్రామఫోను రెండు వైపులకల రికార్డు ఒక ప్యాకటు సూదులు—ధర రు ౧౧—౧౨—౦ బ్యాండు డాన్సు, పాటలు మున్నగునవి రెండు వైపులగల రికార్డులు ఒక్కొక్కటి రు ౧—౮—౦.

ఫ్యాన్సి వాచ్ హౌసు
వి. ఎస్. బిల్డింగుస్, జా.
టౌ. మద్రాసు.

డిటెక్షను

లేక రహస్యమును కనుగొను యంత్రము

దీని యుపయోగము — ఉన్న చోట నుండియే



నిదియొక్క ప్రియురాలిని, ఆమె పెనిమిటులను ఆమెకు తెలియకనే ఈ యంత్రము నుండి నీవు తెలిసికొనవచ్చును. నీవెనుకను ముందును, నీవు తెలియకనే జరిగెడి విషయములను ఏకకాలమున నే దీని మూలముగా వలసికొనవచ్చును. నీవు చెలియకుండ నిన్ను వెంబడించి వచ్చువారిని నీవు తిరిగిచూడకనే దీనివలనని తెలిసికొనవచ్చును దీనితో పలుకరముల రంగులతో తయారు చేయబడిన పదకొండింటి ఫోటోగ్రాఫ్ పటములు అంద అందమైనవి నాలుగు నాలుగు పంపబడును. దీని ధర రు ౩—౦—౦ పరదేశములకు వి. పి. మూలముగా పంపబడవు, గాన సొమ్ము ముందుగానే పంపవలయును.

పారిసు ఎంపోరియము

జి. టి. మద్రాసు.

నవ్వు: కడుపుచెక్కలగునట్లునవ్వుపుట్టించును


ముద్దుమోము

(తెలుగు)

అద్భుతమయినట్టియు, హాస్యరస ప్రధానమయినట్టియు, ఈకథను చదివితిరని ఒక చేనవ్వు ఒక చేనవ్వు. ఒక చేనవ్వు. మీరు నిద్రపోవునప్పుడు నవ్వెదరు. భోజనము జేయునప్పుడు నవ్వెదరు. ఈలాంటి కథ ఇదివరకు ప్రకటితమయి యుండలేదు ఒక పుస్తకము కావలెనన్నచో అరుఅణాల పోష్టు బిళ్ళలు పంపుడు. వి. ప. లు పంపబడవు

వ్యాసు బుక్ డిపో
జా. టౌను. మద్రాసు.

అద్భుతమైన జర్మనీ ఎలక్ట్రిక దీపము



దీనిని మేజపైనను, గోడలోను, పెట్టవచ్చును. రాత్రిలో పడకనుండి యీ దారము (Wire) యొక్క సహాయముచే వెలిగించుటకును, నిలుపుటకును, వసతిగానది. గాలి కొట్టినను గూడ దీపముపోదు. పండుగ దినములలో దీనిని వెల్గించిన యెడల అవిషయము చూచుటకు జనులు గుంపులుగా జేరుదురు

బ్యాటరీతో సెటు ధర రు॥ ౪—౮—౦ తపా ఖర్చు రు॥ 0—12—0

కనాడియన్ వాచ్ పీపుల్,
జార్జిటౌను, మద్రాసు.

డేలైటు ఫోటు క్యామరా



విచిత్ర ఛాయా చిత్రాలు మాత్రమే గా ఆంగ్లేయులచే కనిపెట్టబడినది. అన్నిటికంటె ఈ క్రొత్తమైనది ఈ సులువైన నిజటి ఫోటోలు గల మెనిస్కస్ లెన్సుగలది. 3½ × 2½ అంగుళముగల అందమైన ఫోటో తీయుటకు గ్యారంటీ యివ్వబడును. సులభకార్యము అందరు యు ఎల్లప్పుడు చేసుకోవచ్చును. ఫోటో తయారు చేయు పద్ధతి, ఇతర వివరములు పరియోగించుటకు తత్వము వాడుకొనుటకు అన్నియు సిద్ధముగనే యుండును సైజు 4½ అంగుళముల పొడుగు. అసలు ధర రూ 7—0—0 తగ్గింపు ధర రూ 4—12—0 ఈ క్యామరా వలన నెలకు రు 300—0—0 సంపాదించవచ్చును

దిగువ విలాసమునకు వ్రాయుము

శ్రీధరం అండు కో
సౌకారు పేట, మద్రాసు.

ఉచితము! ఉచితము!

టైము పీసు గడియారము



ప్రస్తుతము వాచి మార్కెటులోనున్న గొప్పపోటీవల్ల మా యొక్క 1927 మాడల్ 22 క్యారటు బంగారు వన్నెగల రిష్టువాచీ (స్విసు మాడల్) కొనువారికి, బలమైన మెకానిజము కలిగిన ఒక సుందరమైన టైముపీసును ఉచితముగా నొసంగదలచితిమి. మా రిష్టువాచీ నాల్గుదినములు పరీక్షించినను ఒక్క నిమిషమయినను తేడా కనబడక మూచినట్లు సరిగా పనిచేయును, 7 సంవత్సరములు గ్యారంటీ నేడే తమ ఆర్డరును పంపుడు

సరిగా పని చేయదని చూపినచో సొమ్ము తిరిగి వాపసు చేయబడును రిష్టువాచి ధర రు॥ 7—8—0

ఫాన్సి వాచ్ హౌసు,
సౌకారుపేట మద్రాసు.

క్రొత్త కబూలియ్యతులు

మావద్ద నూతన విధముగ గీతలుగల రూబ్యాంకి పెద్ద కాగితములపై ముద్రించిన క్రొత్త కబూలియ్యతులు విక్రయమునకు సిద్ధముగా నున్నవి. నూరు ప్రతులకు రు. 3. మాదిరి ప్రతులుకోరువారు అణాతపాల బిళ్ళ పంపవలయును.

గోలకొండ ముద్రాక్షరశాల,
త్రూప్పుబజారు,
హైద్రాబాదు (దక్కన్)

గోలకొండ పత్రికలో మీ ప్రకటనలు వేయించి లాభముపొందుడు.

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక.
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కన్.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము ,, , ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౬

STAMP.

Printed and Published by S. Pratapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad, Dn.